

చేగుంట మండలం రెడ్డిపల్లిలో ఓటు వేయడానికి క్యూలో నిలబడిన మహిళా ఓటర్లు

# పోలింగ్ ప్రశాంతం

తూప్రాన్ / మనోహరాబాద్, నవంబర్ 30 : తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమయ్యింది. ఉదయం 7 గంటల నుంచే జనం క్యూ లైన్‌లో నిలుచున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలతో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. వికలాంగులు, వృద్ధులకు ప్రత్యేక వీల్‌ఛైర్ సదుపాయాన్ని కల్పించారు. సెల్‌ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పోలింగ్ కేంద్రాల లోపలికి అనుమతించలేదు.



తూప్రాన్ మున్సిపాలిటీలో ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి



మనోహరాబాద్‌లో బారులు తీరిన ఓటర్లు



తూప్రాన్ మున్సిపల్‌లో ఓటు హక్కును వినియోగించుకుంటున్న మత్స్యశాఖ డైరెక్టర్ గడప దేవేందర్




నర్సాపూర్ : బ్రాహ్మణపల్లిలో ఓటు వేయడానికి క్యూలో నిల్చున్న ఓటరు




పడాలపల్లిలో ఓటు హక్కును వినియోగించుకుంటున్న తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్ గౌడ్ దంపతులు

# చేగుంట, నార్సింగిలో..

చేగుంట,నవంబర్30:అసెంబ్లీ ఎన్నికలు చేగుంట, నార్సింగి మండలాల్లో ప్రశాంతంగా ముగిసింది. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఉదయం ఆరున్నార గంటలకు వివిధ పార్టీల ఏజెంట్లకు సంబంధిత ఎన్నికల అధికారులు మాక్ పోలింగ్ నిర్వహించారు.7 గంటలకు అన్ని పోలింగ్ బూతలలో పోలింగ్ ప్రారంభమయ్యింది. చేగుంట పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ రోహిణిప్రయదర్శిని సందర్శించారు.చేగుంట,ఇబ్రహీంపూర్ గ్రామాల్లోని పోలింగ్ బూత్‌ల్లో సమయం 5 గంటలు అయినప్పట్టికీ ఇంకా ఓటర్లు ఉండడంతో ఓటు హక్కును వినియోగింయుకునే విధంగా చర్యలు చేపట్టారు. చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనక్ ప్రవీణ్ కుమార్ దంపతులు,నార్సింగి మండలం వల్లూర్‌లో ఎంపీపీ చిందం సబీత,జడ్పీటీసీ బాణపురం కృష్ణారెడ్డితో పాటు, రుక్మాపూర్ గ్రామానికి చెందిన బస్కి ప్రశాంత్‌రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు.



చేగుంటలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీపీ మాసుల శ్రీనివాస్



చేగుంట మండలం వడియారంలో ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనక్ ప్రవీణ్ కుమార్ దంపతులు





నార్సింగి మండలంలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీపీ చిందం సబీతారవీందర్, జడ్పీటీసీ బాణపురం కృష్ణారెడ్డి



చేగుంట మండలం కర్నాల్‌పల్లిలో పోలింగ్ ఏజెంట్లకు మాక్ పోలింగ్ ద్వారా అవగాహన కల్పిస్తున్న అధికారులు



పోలింగ్ కేంద్రం నుంచి బయటకు వస్తూ ఓటర్లను నమస్కరిస్తున్న సునీతాలక్ష్మారెడ్డి

# సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

**నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి**

వెల్దుర్తి, నవంబర్ 30: సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వెల్దుర్తిలోని పోలింగ్ కేంద్రంలో సునీతారెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పార్టీల అభ్యర్థులు వెల్దుర్తి, మాసాయిపేటల తోపాటు మండలాల్లోని పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలు సందర్శించారు.

# మెదక్‌లో బీఆర్‌ఎస్ విజయం ఖాయం

- మెదక్ అభివృద్ధికి నిరంతరం కృషి
- సీఎం కేసీఆర్ పరిపాలనపై ప్రజలకు నమ్మకం
- అసత్య ప్రచారాలు చేసిన వారికి తగిన శాస్తి చేయాలి
- ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి



పోలింగ్ సరళి తెలుసుకుంటున్న మెదక్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి

రామాయంపేట/ రామాయంపేట రూరల్, నవంబర్ 30: శాసనసభ ఎన్నికల్లో మెదక్ నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ పార్టీ విజయదుంధుబి మోగిస్తుందని మెదక్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా రామాయంపేట మండలం ఎమ్మెల్యే స్వగ్రామమైన కోనాపూర్‌లో కుటుంబ సమేతంగా ఓటు వేశారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మెదక్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులే పార్టీని నడిపిస్తాయన్నారు. రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. బీఆర్‌ఎస్‌ను లక్ష్యంగా చేసుకుని కొంతమంది వ్యక్తులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వారికి ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. కేసీఆర్ పాలన మెచ్చి ప్రజలు బీఆర్‌ఎస్ వైపు మొగ్గు చూపారన్నారు. ముచ్చటగా మూడోసారి మెదక్ ఖిల్లాలో గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు. ఈనెల 3న ఫలితాల అనంతరం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ నెరవేర్చుతారన్నారు. ఆమెతో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు పునీత్‌రెడ్డి, దీపికారెడ్డి, ఎంపీపీ భిక్షపతి, సర్పంచ్ చంద్రకళ, మాజీ సర్పంచ్ బీరయ్య, సంజీవరెడ్డి, నర్సింలు, హరికిషన్, అశోక్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, ఇమానియేల్ తదితరులు ఉన్నారు.

# పనిచేసే ప్రభుత్వానికే ప్రజల పట్టం

**ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి**

మెదక్ అర్బన్, వంబర్ 30: ఈ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు మరోసారి పనిచేసే ప్రభుత్వం బీఆర్‌ఎస్‌కే పట్టం కట్టారని, ముచ్చటగా మూడోసారి అధికారంలోకి తీసుకురానున్నారని ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి తెలిపారు. మెదక్ నియోజకవర్గం హవేళీఘనపూర్ మండలంలోని కూచన్‌పల్లి పోలింగ్ స్టేషన్‌లో కుటుంబ సమేతంగా ఆయన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల ప్రభుత్వం మళ్లీ రావాలని భారీ మెజార్టీతో తమ అభ్యర్థులను గెలిపిస్తున్న ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ఎమ్మెల్సీ వెంట ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, సర్పంచ్ మహిపాల్‌రెడ్డి, సీనియర్ బీఆర్‌ఎస్ నాయకులు బయ్యన్న, యువ నాయకులు భాస్కర్, సాయి తదితరులు ఉన్నారు.




మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో ఆదర్శ పోలింగ్ కేంద్రం వద్ద సెల్ఫీ తీసుకుంటున్న యువత